క్లుప్తంగా

మొక్కలు నాటి సంరక్షించాలి



చెన్నారావుపేట : నాటిన మొక్కను సంరక్షించాలని సర్పంచ్ అనుముల కుమారస్వామి, ఎంపీఓ శ్రీధర్‌రాజు అన్నారు. ఈ మేరకు మండలంలోని ఖాధర్‌పేటలో శనివారం స్థానికులకు ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులకు ఉపయోగపడే పండ్లు, పూల మొక్కలు అందించామన్నారు. పంపిణీ చేసిన మొక్కలు వృథాగా పడేస్తే చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి వీరన్న, ప్రజలు పాల్గొన్నారు.

ఫర్నిచర్ అందజేత

నర్సంపేట : నర్సంపేటలోని మార్కండేయ కాలనీ అభివృద్ధి కమిటీకి రూ.15వేల విలువైన ఫర్నిచర్‌ను ప్రముఖ డాక్టర్ వడ్డేపల్లి మృత్యుంజయుడు పుట్టిన రోజు సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా మార్కండేయ కాలనీలో శనివారం కేక్ కట్ చేసి కాలనీ వాసులు పండ్ల మొక్కలు అందజేశారు. అనంతరం జయుడు మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి కోసం తనవంతు సహాయం చేస్తానన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు



పర్వతగిరి : మండలంలోని జమాల్‌పూర్ గ్రామానికి చెందిన బండి రాములు ఇల్లు గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి నాని శనివారం కూలిపోయింది. తనను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

‘చల్లా’ను అధిక మెజార్టీతో గెలిపించాలి



గీసుకొండ : పరకాల నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని రాబోయే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్ అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని సోషల్ మీడియాలో దీటుగా తిప్పికొట్టడానికి బీఆర్ఎస్ యూత్ నాయకులు చురుకుగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. శనివారం కోటగండి సమీపంలోని ఓ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సిరిసె శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన యూత్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, కోట ప్రమోద్, ఎండీ అజర్, మంద రాజేందర్, కొంగర చంటి, తాళ్ల పెల్లి ప్రసాద్, కొంగర పూర్ణచందర్, లెనిన్, అభిషేక్, నల్ల రాజ్‌కుమార్, అన్వేష్, ప్రభాకర్, నాగరాజు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

సంగెం : బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే నియోజక వర్గ స్థాయి యూత్, సోషల్ మీడియా సమావేశానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూత్ మండల అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం శనివారం పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నార్లవాయి, బాలునాయక్ తండాల్లో సన్నాహక సమావేశం నిర్వహించారు.

వాడిపోయిన పత్తి మొక్కలు

- గడ్డి మందు కొట్టడంతో వాటిల్లిన నష్టం

గీసుకొండ: తన రెండెకరాల పత్తి చేనులో గడ్డి నివారణ మందు పిచికారీ చేయగా పత్తి మొక్కలు మాడిపోయి నష్టం వాటిల్లిందని, దీనికి ఫర్టిలైజర్ షాపు యజమాని నిర్లక్ష్యమే కారణమని సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన రైతు యార కుమారస్వామి ఆరోపిస్తున్నాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గీసుకొండ మండలం మంగలితండాలోని అభిలాష సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాపు నుంచి తన పత్తి చేనులో గడ్డి నివారణ కోసం మందు ఇవ్వాలని కోరగా షాపు యజమాని అతడికి జట్‌పట్(స్పాట్) అనే మందు ఇచ్చాడు. అది పిచికారీ చేయడంతో గడ్డితోపాటు పత్తి మొక్కలు వాడిపోయాయని రైతు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కుమారస్వామి బంధువులు శనివారం ఫర్టిలైజర్స్ షాపు యజమాని వీరన్నను కలిసి ప్రశ్నించారు. అయితే తాను గడ్డి నివారణమందు ఇచ్చే సమయంలో పత్తి మొక్కలపై పడకుండా జాగ్రత్తగా పిచికారీ చేయాలని చెప్పానని, వారు అజాగ్రత్తగా చేస్తే తన బాధ్యత ఉండదని షాపు యజమాని సమాధానం చెప్పారు. అయితే బిల్లు ఇవ్వకపోవడంపై ప్రశ్నించగా.. బిల్ బుక్కు అయిపోయిందని యజమాని దాటవేస్తున్నారని తెలిపారు. అయితే తనకు విక్రయించిన మందు కాలం చెల్లిందని(ఎక్స్‌పైరీ) రైతు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. షాపు యజమాని వ్యవసాయ శాస్త్రవేత్తకు ఫోన్ చేసి విషయం చెప్పగా.. బెల్లం నీళ్లు పిచికారీ చేస్తే చేను తేరుకుంటుందని చెప్పారు. అయితే అలా చేసినా ప్రయోజనం లేకపోతే తాను ఉచితంగా కంది విత్తనాలను ఇస్తానని షాపు యజమాని చెప్పడంతో రైతు కుటుంబ సభ్యులు వెళ్లిపోయారు.

‘హరిత’ సన్నద్ధం..

- 39 గ్రామాల్లోని నర్సరీల్లో 2.54,000 మొక్కల పెంపకం
- తొమ్మిదో విడత కార్యక్రమానికి అధికారుల ప్రత్యేక కార్యాచరణ



నెక్కొండలో నర్సరీని పరిశీలిస్తున్న ఏపీడీ సాయిచరణ్

నెక్కొండ : రాష్ట్ర ప్రభుత్వం హరిత తెలంగాణే ధ్యేయంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ నర్సరీలో మొక్కల పెంపకం కోసం అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమం కోసం మొక్కలు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సిబ్బంది ప్రతి రోజు నీరు అందించడంతోపాటు గ్రీన్ నెట్స్ ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో నర్సరీల నిర్వహణ చేపడుతున్నారు.

మండలంలో నర్సరీల నిర్వహణ..

మండలంలోని 39గ్రామ పంచాయతీల్లో తొమ్మిదో విడత హరితహారంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేకంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లోని నర్సరీల్లో 2,54,000 మొక్కలను పెంచుతున్నారు. గ్రామానికి సుమారు సరిపడా మొక్కలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో 40 నర్సరీలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క నర్సరీలో 6 వేల మొక్కలు లక్ష్యంగా పెంచాలని అధికారులు నిర్దేశించారు. నర్సరీల్లో పూలు, పండ్ల మొక్కలతోపాటు ఇతర మొక్కలను పెంచుతున్నారు. కూలీలను పెట్టి ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఎండ వేడిమి నుంచి మొక్కలు తట్టుకునేలా గ్రీన్ నెట్ వేస్తున్నారు. సమయానికి అనుగుణంగా మొక్కలకు నీరందిస్తున్నారు.

మొక్కలు పెంచుతున్నాం..



గ్రామంలో 8వేల మొక్కలు పెంచుతున్నాం. ఎండకు తట్టుకునేందుకు గ్రీన్ నెట్‌లను ఏర్పాటు చేసి మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రోజు నీరందిస్తున్నాం. పండ్లు, పూల మొక్కలు, నీడ నిచ్చే మొక్కలు మాత్రమే నర్సరీల్లో పెంచుతున్నాం.

\- సొంటిరెడ్డి యమునారెడ్డి, సర్పంచ్, నెక్కొండ

సిద్ధం చేస్తున్నాం..



నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. ఉపాధి హామీ నర్సరీలతోపాటు అటవీ శాఖ ఆధ్వర్యంలో గుండ్రపెల్లిలో ఒక నర్సరీ ఏర్పాటు చేశాం. తొమ్మిదో విడత హరితహారం కోసం 39 గ్రామ పంచాయతీ పరిధిలో 40 నర్సరీలలో 2,54,000 మొక్కల సంరక్షణకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం.

\- జాకబ్, ఏపీడీ

మణిపూర్‌లో మహిళలకు రక్షణ కరువు



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

నర్సంపేట : మణిపూర్‌లో మహిళలకు రక్షణ కరువైందని, బీజేపీ ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, బొట్ల నరేష్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, గడ్డమీది బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణిపూర్‌లో మహిళలపై తీవ్రంగా దాడి చేసి అర్ధనగ్న ప్రదర్శనతో ఊరేగింపు చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఒక మతోన్మాద పార్టీ అన్నారు. విధ్వంసాలను రెచ్చగొడుతూ మహిళలపై దాడులు, అత్యాచారాలు బీజేపీ ప్రభుత్వ పాలనలో పెరుగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై దాడులు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో గద్దె దించడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ప్రశాంత్‌భూషణ్, రవీందర్, రమ్య, కావ్య, ప్రవళిక, సునీత, భాగ్యశ్రీ, ప్రవళిక, అనూష, కృష్ణవేణి, నాగరాణి, సుమలత, రమాదేవి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వర్ధన్నపేట : సైబర్ నేరగాళ్లు మితిమీరిపోతున్నారని వారి బారిన పడకుండా ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఏఎస్సై ముసలయ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం మొబైల్ వాడకంతో సైబర్ నేరగాళ్లు అమాయకులకు ఆశలు రేపి లక్షలాది రూపాయలు నిమిషంలో కొల్లగొడుతున్నారని అన్నారు. కానిస్టేబుల్ బుచ్చయ్య, రాములు, బుచ్చిరాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

బీటీ రోడ్డు మళ్లీ వేయాలి

బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ విజయ్‌చందర్‌రెడ్డి



బీటీ రోడ్డును పరిశీలిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

సంగెం : నాణ్యత లేకుండా వేసిన బీటీ రోడ్డు మూణ్నాళ్లకే ధ్వంసం అయిందని తిరిగి బీటీ వేయాలని బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మొండ్రాయి, గొల్లపల్లి నుంచి గీసుకొండ మండలం నందనాయక్ తండా వరకు వేసిన బీటీ రోడ్డును సందర్శించి పరిశీలించారు. బీటీ లేచి పచ్చిగడ్డి మొలిచి ఊడిపోయిందన్నారు. ఈ సందర్భంగా రోడ్డు వేసిన కాంట్రాక్టర్ ఎమ్మెల్యే ధర్మారెడ్డికి బంధువు అని తెలిందన్నారు. సంబంధిత ఏఈ, డీఈలు బాధ్యత వహించి బిల్లులు చేయకుండా ఆపాలని లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలు చేస్తు ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, సంగెం, గీసుకొండ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, నిమ్మగడ్డ జాన్ విక్రం, నాయకులు ముల్క ప్రసాద్, ప్రవీణ్, చంద్రశేఖర్, నరేష్, రమేష్, ముకుందం, వెంకన్న, దేవేందర్‌రెడ్డి , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయం



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నర్సంపేట : విద్యాసంవత్సరం మధ్యలో గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయమని, జీఓ నంబర్ 1145ప్రకారం అతిథి అధ్యాపకులను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 404ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న 1,654మంది అతిథి అధ్యాపకులను తొలగించి వారి స్థానంలో మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి కొత్తగా రిక్రూట్ చేయాలనే ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. యథావిధిగా పాతవారిని రెన్యూవల్ చేసి కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు కొయ్యల మోహన్, రవి, శ్రీకాంత్, రంజిత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటలు సాగుచేయాలి

దుగ్గొండి : ఉపాధి హామీ పథకంలో భాగంగా సబ్సిడీపై పండ్ల తోటల పెంపకం కోసం రైతులు ముందుకు రావాలని ఎంపీడీఓ కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పండ్ల తోటల పెంపకంపై శనివారం సమీక్షా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, ఇతర రైతులకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఏఓ దయాకర్, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, ఏఫ్ఏలు పాల్గొన్నారు.

నియామకం

సంగెం : మండలంలోని కృష్ణానగర్‌కు చెందిన మేకల శ్రీకాంత్ యాదవ్‌ను మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి శనివారం నియమించినట్లు ప్రకటనలో తెలిపారు.

వైన్స్‌లో చోరీకి యత్నం

ఖానాపురం : మండల కేంద్రంలోని ఓ వైన్‌షాపులో శనివారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీ యత్నానికి పాల్పడ్డారు. షటర్స్ తాళాలు పగలకొట్టే ప్రయత్నం చేయగా, అవి రాకపోవడంతో వదిలేసి వెళ్లారు. ఎస్సై తిరుపతి సంఘటనా స్థలానికి వెళ్లి సీసీ కెమెరాలను పరిశీలించి వివరాలు సేకరించారు.

అవగాహన

వర్ధన్నపేట : వర్ధన్నపేటలో శనివారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని తహసీల్దార్ రవిచంద్రారెడ్డి సందర్శించి ఓటర్ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఓటు హక్కు ఎంతో పవిత్రమైందన్నారు. దానికి ఎంతో సార్థకత ఉందన్నారు. విలువైన ఓటును నోటుకు అమ్ముకోవద్దన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



విద్యార్థులతో మాట్లాడుతున్న కల్యాణ్

వర్ధన్నపేట : పట్టణంలోని ఎస్సీ, బీసీ బాలుర హాస్టల్‌లోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఇస్లావత్ కల్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఎస్సీ, బీసీ బాలుర హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ హాస్టల్‌లో మరుగుదొడ్లకు డోర్‌లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రాంగణం అంతా చెత్తా చెదారంతో నిండి ఉందన్నారు. తక్షణమే వార్డెన్ స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు యుగంధర్, ప్రణయ్, వంశీ, శ్రీకాంత్, రాజు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

పర్వతగిరి : ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం సందర్శించారు. కార్యక్రమంలో యుగేందర్, ప్రణయ్, వంశీ, శ్రీకాంత్, బాలాజీ, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ ఏసీపీ

ఖానాపురం: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం వరంగల్‌లో అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ములుగు జిల్లా కన్నాయిగూడేనికి చెందిన జంగిలి రమేష్‌కు గంజాయి సేవించే అలవాటు ఉంది. కాగా, బిహార్‌కు చెందిన ప్రణవ్‌కుమార్ ప్రవీణ్ హైదరాబాద్‌లో ఉంటూ గంజాయి సరఫరా చేస్తుంటాడు. ఈ క్రమంలో రమేష్‌కు ప్రవీణ్‌తో కొద్ది రోజుల క్రితం పరిచయం ఏర్పడింది. సులభంగా డబ్బు సంపాదించాలని ఇద్దరు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో రెండు కిలోల గంజాయిని విక్రయించడానికి వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్‌కు చేరుకున్నారు. దీనిపై సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పిట్టల తిరుపతితో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అశోక్‌నగర్ వైపు పెట్రోలింగ్‌కు వెళ్లారు. ఇదే సమయంలో అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి విక్రయించడానికి వచ్చినట్లు ఒప్పుకున్నారు. వెంటనే వారి వద్ద ఉన్న రెండు కిలోల గంజాయి, రవాణాకు ఉపయోగించి స్కూటీ, రెండు సెల్‌ఫోన్లను సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని వారిని కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సీఐలు శ్రీనివాసరావు, రాంబాబు, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు దేవేందర్, శరత్, నసీర్‌పాషా,లవన్‌కుమార్, రాజు, స్థానిక పోలీస్ సిబ్బంది మహేందర్, రవీందర్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మహేందర్‌జీ సేవలు అపారమైనవి



మహేందర్‌జీని సన్మానిస్తున్న కలెక్టర్,అధికారులు

కరీమాబాద్: వరంగల్ జిల్లాలో రెవెన్యూకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో మహేందర్‌జీ సేవలు అపారమైనవని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వరంగల్ ఆర్డీఓగా పనిచేసి హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన మహేందర్‌జీ వీడ్కోలు సమావేశం కలెక్టరేట్‌లో రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు ఆయన దిక్సూచిగా ఉన్నారని కొనియాడారు. అడిషనల్ కలెక్టర్లు శ్రీవత్స, అశ్విని తానాజీ వాకడే, ఆర్డీఓ వాసుచంద్రతోపాటు టీఎన్‌జీవోస్, టీజీవోస్, ట్రెసా బాధ్యులతోపాటు తహసీల్దార్లు ఉన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



ఖానాపురం: సమ్మెలో పాల్గొన్న కార్మికులు



చెన్నారావుపేటలో..



సంగెం: చెవిలో పూలతో జీపీ కార్మికుల నిరసన

నెక్కొండ : జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేసే వరకు ఆందోళన విరమించేది లేదని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ అన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. నాయకులు ఈదునూరి సాయిలు, వీరస్వామి, సతీష్, మధార్, రాధిక, సబిత, కళ, లచ్చమ్మ, సూరమ్మ, రామనర్సమ్మ, ఉపేంద్ర, లక్ష్మి, రవి, రాజు, కిశోర్, పాష, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా జీపీ కార్మికుల సమ్మెకు ఉపాధిహామీ ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. జీపీ కార్మిక జేఏసీ మండల అధ్యక్షుడు యాకయ్య, ఈసీ అరుణ్, టీఏ వీరబాబు, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

చెవిలో పూలతో జీపీ కార్మికుల నిరసన

సంగెం : చెవిలో పూలు పెట్టుకుని జీపీ కార్మికులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా . కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, మండల కారోబార్, సిబ్బంది జేఏసీ నాయకులు వల్లెం సుధన్‌రెడ్డి, నరేందర్, సుమన్, రాజు, ఏలియా, రాంబ్రహ్మం, దశరథం, జగన్, రాజమౌళి, రమేష్, సాంబలక్ష్మి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని జీపీ కార్మికులు సమ్మె చేపట్టారు. సమ్మెలో అధ్యక్షుడు దూడయ్య, సురేష్, సాంబయ్య, పాషా, రమేష్, రాజు, ఐలమ్మ, ఎల్లమ్మ, సదయ్య, వెంకట్‌రెడ్డి, వీరన్న ఉన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : తమ సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె దీక్షలు కొనసాగుతున్నాయి. శనివానం గుడ్డెలుగులపల్లి ఉప సర్పంచ్ జంగిలి రవి వారికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో గాదం రాజాలు, పొన్నం రమేష్ యాకయ్య, భగవాన్‌రెడ్డి, సదయ్య, బాబు మీయా, సాంబయ్య, సాంబరాజు పాల్గొన్నారు.

సమ్మె విరమించాలి

నల్లబెల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెను విరమించి విధుల్లో చేరాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. సమ్మెలో ఆయనతోపాటు కొండాయిల్‌పల్లి పంచాయతీ కార్యదర్శి విష్ణు పాల్గొని సంఘీభావం తెలిపారు. సమ్మెలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ వండల అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా, ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, పడాల రాజు, దుగ్గనాల రాజు కుమార్, ఆసం రవి, గుగులోత్ రాజు, జాటోత్ సాంబయ్య, కూచన కిషన్, సాద వెంకటస్వామి, పులి చక్రపాణి, గడ్డమీది తరుణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కోడిగుడ్లు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న సంఘాల నాయకులు

నర్సంపేట : నర్సంపేట డివిజన్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలకు నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు కోడి గుడ్లు ఇవ్వడం లేదని, తక్షణమే కోడిగుడ్లు అందించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మొగిలిచర్ల సందీప్, బొట్ల నరేష్, కొమ్ముక రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేటలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ కార్యాలయ అధికారికి వినతిపత్రం ఇవ్వాలని చూడగా తాళం వేసి ఉండడంతో తాళానికే వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సెంటర్లలో పాల ప్యాకెట్లు సరైన టైంలో ఇవ్వడం లేదని, అక్కడ ఉన్న సిబ్బందిని అడిగితే రాలేదని సమాధానం చెబుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాలితులు కాదు.. పాలకులు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంగులాల్

నర్సంపేట : బహుజనులు పాలితులు కాదు.. పాలకులు కావాలని తెలంగాణ ఉద్యమ కారుడు బానోత్ సంగులాల్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో శనివారం ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగులాల్ మాట్లాడుతూ.. 92శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఐక్యంగా ఉండి సమాజంలో జరుగుతున్న ఆర్థిక దోపిడీ, సామాజిక వివక్షను ఎదుర్కొని ఐక్యంగా రాజ్యాధికారం వైపు పయనించాలని కోరారు. చెన్నారావుపేట ఎంపీపీ విజేందర్‌ను ఏకపక్షంగా పదవి నుంచి తొలగించడం ఖండిస్తున్నామన్నారు. అనంతరం బహుజన ఐక్య వేదిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా డాక్టర్ గుండాల మదన్‌కుమార్, పెండెం భాస్కర్, జీజుల సాగర్, మల్లేషం, డ్యాగల శ్రీనివాస్, తేజావత్ వాసునాయక్, జాటోత్ జేతురామ్ నాయక్, భూక్యా జగన్నాథ్, జాటోత్ సవర్‌లాల్, బాణాల రమేష్, బుర్రి సాగర్, ఒంటేరు రాములు, బి.రఘుపతిలు ఎన్నికయ్యారు. మద్దికాయల రాంబాబు, మాసాని రమేష్, మాదాసి శ్రీనివాస్, రవి, మాలోత్ సంతోష్, ధరావత్ సుభాష్‌నాయక్, తనుగుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మూడు కిలోల కణితి తొలగింపు



వర్ధన్నపేట : ఓ రోగి కడుపులోంచి మూడు కిలోల కణితిని వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు శనివారం శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఫత్తేపురం గ్రామానికి చెందిన ఏనుగంటి లక్ష్మి కొంతకాలంగా కడుపు నొప్పితో బాధ పడుతోంది. శుక్రవారం వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఆమె రాగా వైద్యులు పరిక్షించి కడుపులో అండాశయ తిత్తిలో(కాంప్లెక్స్ ఒవేరియన్ సిస్ట్) ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే అన్ని పరీక్షలు నిర్వహించి శనివారం మధ్యాహ్నం ఆస్పత్రి డాక్టర్ నర్సింహస్వామి, సోమశేఖర్, రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిర్వహించి మూడు కేజీల కణితిని తొలగించారు.స్టాఫ్ నర్సు దివ్య, అసిస్టెంట్ వినయ్, వైద్యసిబ్బంది భాస్కర్, నయీం, నాగరాణి పాల్గొన్నారు.